కథ

# పరితప్త

## వెల్చేరు చంద్రశేఖర్

'సరయూ...' పిలుద్దా మనుకున్నా కాని, కేకలా వచ్చేసింది. ఎందుకంటే నేను తెలుసుకున్న విషయం అలాంటిది. నా కేకకి వంటింటిలోంచి సరయూ తల్లి, గదిలోంచి రాహుల్ డ్రాయింగ్ రూమ్‌లోకి వచ్చారు. కాని సరయూ రాలేదు.

"సరయూ ఇంట్లో లేదా?" అంటూ రాహుల్నడిగా.

రాహుల్ వుందన్నట్టు బుర్రూపాడు.

అందరం గదివైపే చూస్తున్నాం. సరయు మెల్లగా గదిలోంచి వచ్చింది.

"నీ మంత్లీ ప్రోగ్రెస్ రిపోర్టు చూశావా?"

సరయూ మౌనం వహించింది.

"నే నడిగింది నీకు వినిపించిందా?" నాలో అసహనం పెరిగింది.

సరయు గుండెలెగిసి పడుతున్నాయి. కళ్లల్లో నీరు చిందింది. అయినా సమాధానం చెప్పలేదు. కళ్లల్లో నీరు చూసి కాస్త తగ్గాను. కానీ చిరాగ్గా...

"మీ చదువులకి ఎంత ఖర్చు పెడుతున్నానో తెలుసా? ఫీజులకని పాతికవేలు కడుతున్నా. నీ టైము వేస్టవకుండా మోపెడ్ కొనిచ్చా. నీకు మేథ్స్‌లో ఎన్నొచ్చాయో చూశావా? మూడు వీక్లీ టెస్టుల్లోనూ మూడు, నాలుగు, మూడు. ఏమైంది నీకు?! నేను సరదాకి డబ్బు తగలేస్తున్నా ననుకుంటున్నావా?" అన్నా.

మేథ్స్‌లో మూడు, నాలుగు అనగానే రాహుల్, సరయూ తల్లి సరయూని ఆశ్చర్యంగా చూశారు. అప్పటికే సరయూ స్పృహతప్పి సోఫా వెనకాల పడిపోయింది. అరే...అరే...అంటూ లత కూతుర్ని పట్టుకుంది. నాకూ ఆశ్చర్యం వేసింది. నేను వెళ్లి సరయూని మెల్లగా తీసుకొచ్చి సోఫాలో పడుకోబెట్టాం! ఎప్పుడూ తుళ్లుతూ, నవ్వుతూ ఉండే సరయూ ఇలా అయిపోయిందేం? సరయూ మొహం పీక్కుపోయింది. తెరిచిన కళ్లల్లో దైన్యం, బెరుకు! సరయూ కళ్లు తెరవగానే లత మంచినీళ్లు తీసుకొచ్చి ఇచ్చింది. సరయూ మంచినీళ్లు తాగి సోఫాలోంచి లేచి తన గదిలోకి వెళ్లిపోయింది.

నాకేం చెయ్యాలో తోచలేదు. సరయూ నోరు తెరిచి ఏ విషయమైనా చెపితే తెలుస్తుంది. ఏమీ చెప్పడం లేదు.

లత, నేను సోఫాలో కూర్చుని ఎవరి ఆలోచన్లో వాళ్లు మునిగిపోయాం!

నాకే అనుమానం వచ్చి, "ఏదైనా ప్రేమ వ్యవహారమేమో?" అన్నా.

"ఛ అలాంటిదేం కాదు" అంటూ కొట్టి పారేసింది లత.

ఇంతలో రాహుల్ గదిలోంచి వచ్చి "అమ్మా అక్క..." అన్నాడు.

"ఏమైంది?...." అంటూ ఇద్దరం పిల్లల గదిలోకి వెళ్లాం. సరయూ తన మంచంమీద పడుకొని వెక్కి వెక్కి ఏడుస్తోంది.

"ఏమైంది, సరయూ?..." అంటూ లత సరయూని తనవైపు తిప్పుకోడానికి ప్రయత్నించింది. ప్రయత్నం ఫలించలేదు, సరయూ దిండుని గట్టిగా పట్టుకుని అటునుండి ఇటు తిరగలేదు.

ఇదేదో మామూలు విషయంలా కనిపించలేదు. ఎలా తెలుసుకోవాలి? కాలేజీకెళ్తే కొంత సమాచారం తెలియొచ్చు. కానీ ఈ రోజు ఆదివారం. ఏది చెయ్యాలన్నా రేపే!

❄ ❄ ❄

రేపన్న రోజు దూరం లేదు. సోమవారం పదిగంటలకల్లా ఇంటికి తిరిగొచ్చిన నన్ను చూసి ఆశ్చర్యపోయింది లత.

"నెలరోజులుగా సరయూ క్లాసులకి



వెళ్లడం లేదు" అన్న సమాచారం విని పేదవడిపోయింది.

"మరెక్కడి కెళ్తోం" దనడిగింది వ్లాన వదనంతో.

"ప్రిన్సిపాల్‌కూడా ఆశ్చర్యపోయాడు. సరయూకి ఐ.ఐ.టి. సీటు ష్యూర్ అనుకున్నాడట. ఎందు కిలా అయిందో తనుకూడా చెప్పలేకపోయాడు."

"మీ రన్నట్టు ఏదేనా ప్రేమ వ్యవహారమేమో! దాని పుస్తకాలు వెదికితే ఏమైనా తెలియచ్చు!"

"పుస్తకాల్లో ఏముంటుంది?"

"ఏమైనా లవ్ లెటర్స్, గ్రీటింగ్ కార్డ్స్...ఏవేనా దొరకచ్చు."

లత ఆలోచనకి మెచ్చుకుంటూ, పిల్లల గదిలోకి వెళ్లా. సరయూ పుస్తకాల అర తెరచి వెదకడం మొదలుపెట్టాం. రాక్‌లోంచి ఒక్కో పుస్తకం తీసి నాకు అందిస్తోంది లత. తనూ చూస్తోంది... అలా చూస్తూ "ఏమిటండీ ఇది..." అంటూ ఒక పుస్తకం నా కందించింది. నే నది ఆదుర్దాగా అందుకున్నా. ఆపుస్తకం నిండా గీతలు--పిచ్చి పిచ్చిగా, కాగితం చిరిగి పోయేంతగా... మందంగా పెన్నుతో గీసిన గీతలు...అది లెక్కల నోట్సు. అదొక్కటే కాదు లెక్కల నోట్సులన్నీ అలాగే ఉన్నాయ్! విజ్ఞాన్ లెక్కల టెస్టు కూడా అలాగే అడ్డదిడ్డంగా గీతలమయంగా ఉంది.

ఆ కాలేజీలో లెక్కలు కామేశం చెప్తాడు. అతని కి పట్నంలో చాలా పెద్దపేరుంది. అతని పోస్టరు వేసి కాలేజీవాళ్లు ప్రచారంకూడా చేశారు. అందుకే సరయూని అక్కడ చేర్పించాను.

సరయూ లెక్కల్లో కాన్ఫిడెంట్. అలాంటి సరయూని పట్టుకుని అతను ఏమైనా అన్నా డేమో? ఎందుకింత డిప్రెస్ అయింది. జరిగిన విషయం ఏమిటి? డిప్రెషన్‌కి కూడా హద్దు లుంటాయి. మితిమీరి పిచ్చిగా తయారైంది. సరయూ ఫిజికల్‌గా బాగా ఏపుగా ఉంటుంది. పదహారేళ్లదైనా పద్దెనిమిదేళ్ల దానిలా కని పిస్తుంది. అలాంటిది స్పృహతప్పడం ఏమిటి? ఏమైంది సరయూకి? సరయూ, రాహుల్ ఒకే గదిలో ఉంటున్నా, సరయూకన్నా రాహుల్ నాలు గేళ్లు చిన్న. వాడిని చిన్నతనం ఇంకా వదల్లేదు. సరయూని అర్థం చేసుకునేంత వివేకం వాడికి లేదు. వాడేం చెప్పలేదు. పుస్తకాలకే పరిమితం కాకుండా గదంతా పూర్తిగా వెదకడం మొదలుపెట్టా! సరయు బట్టల బీరువాలో ఓ మూల ఒక పొట్లం కనిపించింది. అందులో ఏవో కాల్చినట్టు మసి వుంది. అవి కాలీకాలని బట్టలు!

అవి చూసేసరికి భయం వేసింది. ఎందు కింత వెర్రిగా, డిప్రెస్డ్‌గా ప్రవర్తిస్తోంది. కారణం తెలుసుకోవాలి! అడిగితే చెప్పదు. ఏదైనా ప్రేమ వ్యవహారమైతే...తప్పు జరిగినా, చేసినా తల్లిదండ్రికి చెప్పేంత ధైర్యం సరయూకి ఉండదు... అయినా ఏం చెపుతుంది. సెక్సు విషయంలో ఆడపిల్లకి స్వేచ్ఛ లేదు. స్వేచ్ఛ లేకపోవడం ఆడపిల్లకి ఇన్‌సెక్యూరిటీగా పరిణమించింది. తన సమస్యని తల్లికి కూడా చెప్పుకోలేని భయం మనసులో కలిగిందీ అంటే!....ఎంతటి అసహాయస్థితిలో వుందో అర్థం అవుతోంది! సరయు విషయం ఏం చెయ్యాలి? ఏం జరిగింది అన్నది ఎలా తెలుసుకోవాలన్న తపన పట్టుకుంది. అసలు ఏం జరిగిందో తెలుసుకునేంతవరకూ మనసుకు శాంతిలేదు.

నా తర్వాత ప్రయత్నంగా కామేశాన్ని కలిశా. కామేశం "షి ఈజ్ రియల్లీ సూపర్బ్ ఇన్ మేథ్స్...కానీ ఈమధ్య సరిగ్గా చెయ్యడం లేదు" అన్నాడు.

కామేశానికి నలభైయేళ్లుంటాయి. సన్నగా, పొడుగ్గా ముప్పైయేళ్ల వాడిలా కనిపిస్తాడు. ఆ వయసులో మేథ్స్ టీచర్‌గా పేరు రావడం చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది. కాలేజీలో జాయినైన కొత్తలో సరయూ అతని క్లాసుల గురించి, అతని లెక్చర్స్ గురించి చాలా గొప్పగా చెప్పేది. అది లెక్చరే కాదు; ఓ పెద్ద మెజీషియన్స్ మేజిక్ అన్నట్టు చెప్పేది.

అతన్ని 'సరయూ ఈమధ్య ఏ అబ్బాయితో నేనా తిరుగుతోందా?' అని అడుగుదామను కుని విరమించుకున్నా. విషయ సేకరణలో నాకున్న లిమిటేషన్స్ అర్థమైంది. ఎందుకో అలా అడగడం చిన్నతన మనిపించింది. సరయు ఫ్రెండ్స్‌కూడా సరయూలో ఈ మార్పు ఎందు కొచ్చిందో చెప్పలేకపోయారు. ఈమధ్య చాలా డల్‌గా ఉంటోందన్నారు. మొదట్లో కామేశం క్లాసులో చాలా ఫాస్ట్‌గా ఉండేదని, ఇప్పుడు క్లాసులు స్కిప్ చేస్తోందన్నారు.

నేనుకూడా ఎవరైనా బాయ్‌ఫ్రెండ్స్‌నుగానీ, ప్రేమికులుగాని ఉన్నారాని అడగలేక పోయాను. ఎందుకని ప్రశ్నించుకుంటే అందులో నా తప్పు కూడా ఉందేమోనన్న అనుమానం వచ్చింది.

పైవాళ్లని అడగలేక, ఇంట్లో వాళ్లు చెప్పక విషయం ఎలా తెలుస్తుంది? ఏం చెయ్యాలి అన్న ఆలోచనతో మనసంతా చికాకుగా తయారైంది. ఆ చికాకులోనే సమాధానంకూడా దొరికింది. సరయు తన కూతురు కాకపోతే ఈ విధమైన సెన్సిటివ్‌నెస్ ఉండేదా? ఉండదు. ఇప్పుడూ అదేవిధంగా ఆలోచించి సరయూనే జరిగిందేమిటో చెప్పమని ఎందుకు ప్రోత్సహించ కూడదు. జరిగిపోయిన దానివల్ల తనుగానీ, ఎవరుగానీ చేసేదేం లేదు. జరిగింది పొరపాటైతే దాన్ని సరిదిద్దాలి. అంతేగాని ఇలా కుంగిపోవడం మంచిది కాదని సరయుకి నచ్చచెప్పాలి.

అలా నిర్ణయించుకున్న సాయంత్రమే... సరయూని కూర్చోబెట్టి "సరయూ! ఏం జరిగింది, ఎందుకిలా తయారయ్యావు? తెలివి తక్కువ దానివా అంటే కాదు. చదువు పాడుచేసుకుని నీ కెరీర్ పాడు చేసుకుంటున్నావ్? ఏం జరిగిందో చెప్పు... నువ్వు భయపడవలసిన అవసరం లేదు. ఏం జరిగినా నిర్భయంగా చెప్పు. నీ ఈ ప్రవర్తనకి నీ బాధ్యతెంత? అంత కానివని ఏం జరిగిందని

## అన్ని చిత్రాలూ చెయ్యటంలో అర్థం లేదు!


ఇది 'ఛోటా నవాబ్' సయీఫ్‌అలీఖాన్ అన్న మాట. 'దిల్ చాహతా హై' తరువాత సయీఫ్ నటించిన చిత్రం 'న తుమ్ జానో న హమ్' విడుదలైంది కానీ నడవలేదు. "దాన్ని గురించి మాత్రం ఏమీ మాట్లాడను. కానీ ఇప్పుడు రెండు చిత్రాల్లో వున్నాను. ఒకటి 'ఏక్ హసీనా థీ'-రామ్‌గోపాల్‌వర్మ చిత్రం, రెండోది కరణ్‌జోహార్‌ది. ప్రస్తుతం నేను అంగీకరిస్తున్న చిత్రాల విషయంలో చాలా జాగ్రత్తగా వుంటున్నాను. డబ్బు కోసం నేను నటించే పన్లేదని అందరికీ తెలుసు. నాకు బాగా అనిపించని చిత్రాల్లో చేయటం దండుగ! నాతో వేవ్ లెంగ్త్ కలవని వారితో కూడా పని చేయటం నాకిష్టం లేదు. కనుకనే తక్కువ చిత్రాలున్నాయి. నాకేమీ విచారం లేదు" అంటున్నాడు సయీఫ్. తెలివి గల వాడే!



ఎస్.

## ఫ్లాప్ హీరో అయినా సంపాదన పెచ్చే!

గత కొన్నేళ్లుగా చేసిన ప్రతి చిత్రం ఫ్లాప్ కావటంతో నిన్నటి 'బాద్షా'గా పేరు పడ్డాడు షారూఖ్ ఖాన్. కానీ సంపాదనలో మాత్రం అందరి కన్నా ముందున్నాడు నంబర్ వన్‌గా. ఏడాదిలోగా పది కోట్లు సంపాదించేశాడు. 'కభీ ఖుషీ కభీ గమ్, దేవ్‌దాస్' చిత్రాలు



ఇక్కడ ఫెయిలైనా, విదేశాల్లో బాగా డబ్బు చేసుకున్నాయి. అటు పైన మోడలింగ్‌లోనూ, పెళ్లిళ్లూ, తదితర ఫంక్షన్లకూ డాన్సులు చేసీ బోలెడంత ఆర్జించాడు. అతనికి పోటీగా యువతరం నటుడు హృతిక్ రోషన్, సన్నీ డేవల్, అమీర్‌ఖాన్, సల్మాన్‌ఖాన్, అతని అడుగుజాడల్లోనే నడుస్తూ డాన్సులు చేసి ఎంత సంపాదించినా ఐదు కోట్లు దాటలేదుట! ఎక్కడైనా తానే నంబర్ వన్ అంటున్నాడు షారూఖ్!

ఎస్.

అలా కుంగిపోతున్నావ్" అంటూ నిలదీశాను.

సరయూ కరిగింది.

లత పక్కనే కూర్చుని అనునయిస్తుంటే **కన్నీళ్లని ఆపలేకపోయింది. కానీ నోరు తెరిచి ఏ** విషయం చెప్పలేదు. నాకు తెలుసు--ఇది ఒక రోజులోనో, రెండు రోజుల్లోనో తేలే విషయం కాదు. సరయుకి ధైర్యం కలగాలి. మనసు గట్టి పడాలి. తన ఈ పరిస్థితికి తానే కారకురాలనుకుంటోందేమో? ఏదేమైనా ఈ నిర్లిప్తత, నిరాశ వదిలి మామూలుగా ఉంటే బావుణ్ను. అలా ఉండడంవల్ల ఆమెకేం హాని జరగదని సరయుకి ఎలా అర్థం అవుతుంది.

రెండోరోజు నే చెప్పినదంతా వింది కానీ, ఏడవలేదు. కానీ నోరెత్తి ఏ విషయం చెప్పలేదు. అందరం కుటుంబసభ్యులమే. కానీ ఎవరి గిరిలో వాళ్లున్నాం. ఆ పరిధి దాటలేకపోతోంది సరయూ! ఆ పరిధి దాటి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. అవసరానికి కూడా ఆ పరిధి నతిక్రమించకపోవడం తనకి తను వేసుకుంటున్న శిక్ష! అలా తనని తనే ఎందుకు శిక్షించుకుంటోంది. అంతలా కానిపని ఏం జరిగింది. మోసపోయిందా? ఆమెని బాధిస్తున్న విషయం ఏమిటి...నైతికతా? తల్లిదండ్రుల దృష్టికి మించిన అనైతిక పనేం చేసుంటుంది. నైతికతకి, అనైతికతకి మధ్యనుండే సరిహద్దేమిటి? అన్నింటికీ మించి జరిగినదానికి విచారించేకన్నా...ఏ పరిస్థితినైనా సరిపెట్టుకుని, ఎదురు దెబ్బలు తట్టుకుని నిలబడగలగాలి. అది సరయు విషయంలో ఎంత నిజమో... సరయూ తల్లిదండ్రులుగా మా విషయంలోనూ అంతే నిజం. సరయూ ఏం చెప్పినా విని అర్థం చేసుకోగలమనే విషయం సరయూకి తెలియాలి. అది సరయూకి అర్థం అయిన్నాడు నే చేస్తున్న ప్రయత్నం ఫలిస్తుంది.

మూడోరోజు ప్రయత్నంలో నా మనసు పట్టి పీడిస్తున్న అనేకమైన కాంప్లెక్సులు వదిలాయి. సరయూకి చెప్పాను...నీ నైతికత ప్రవర్తనకి నేను రక్షక భటుడ్ని మాత్రమే కాదని, నీ సమస్యని విని సానుభూతితో అర్థం చేసుకుని నీ వెనక ధైర్యంగా నిలబడగల సత్తా నా కుందని సరయూ మనసుకు హత్తుకునేలా చెప్పా. అక్కడితో ఆగకుండా ప్రేమ వ్యవహారంలో చిక్కుకున్నది, మోసపోయింది త నొక్కర్తే కాదని, దానికి సిగ్గుపడవలసిన అవసరం లేదని, దాన్ని సరిదిద్దుకోడం ముఖ్యమని చెప్పా.

**సరయూ ఏ విషయం చెప్పలేదు గానీ.** త్వరలో చెపుతుందన్న నమ్మకం కలిగింది. అందుకే లతని ప్రోత్సహించా. లత సహనం కోల్పోకుండా సరయూని తరిచి తరచి అడగడం మొదలుపెట్టింది.

"ఏ అబ్బాయితో నైనా ప్రేమలో పడ్డావా" అన్న ప్రశ్నకి సరయూ 'లేదు' అంటూ స్పష్టంగా చెప్పింది.

'ఏ అబ్బాయి అయినా అల్లరి చేశాడా?'

'లేదు' అంది సరయు.

"ఏం జరిగిందో చెప్పు. చెప్పకపోతే ఎలా తెలుస్తుంది. నీ కిష్టం లేకపోతే ఆ కాలేజీ మారిపో అంతేగాని ఇలా చదువు పాడుచేసుకోడం... బావులేదు" అంది లత.

సరయూ, "కాలేజీ మారిపోతాను" అంది.

❋ ❋ ❋

నా ఆశ్చర్యం అంతా ఇంతా కాదు. కానీ ఇంత డబ్బుపెట్టి ఆ కాలేజీలో జాయిన్ చేశాక ఇప్పుడు కాలేజీ మారిపోతాననటే నాకు చిరాకేసింది. కాలేజీ మారితే అంతకంత డబ్బు పెట్టాలి. సమస్య సరయూవల్లే అయితే అది కాలేజీ మారినా ఉంటుంది. సరయూకి ఆ కాలేజీలో సమస్య ఏమిటో తెలుసుకోవాలి.

అందుకే సరయూని పిలిచి, "నిన్ను ఆ కాలేజీనుండి మార్పించేస్తాను. కానీ ఆ కాలేజీలో ఎందుకు చదవనంటున్నావో చెప్పు" అన్నాను.

సరయూ మౌనంగా వూరుకుంది.

"కామేశంగారు ఆ కాలేజీ వదిలేశారా?"

లేదన్నట్టు తలూపింది.

"కామేశంగారు ఆ కాలేజీలో ఉన్నారనే కదా, అందులో జాయిన్ అయ్యావు. కామేశంగారి క్లాసన్నా, ఆయన చెప్పే లెక్కలన్నా అంతలా ఉత్సాహం చూపేదానివి. ఇపుడేమైంది?" అంటూ నే రెట్టించినకొద్దీ సరయూలో మార్పు వచ్చింది.

కళ్లంట నీళ్లు జలజలమంటూ కారాయి.

దాంతో నాకు కామేశంమీద అనుమానం వచ్చింది. సరయు ఉత్సాహాన్ని కామేశం తప్పుగా అర్థం చేసుకున్నాడా? అతడే సరయూని ఏమైనా చేశాడా? అదే విషయాన్ని లతకి చెప్పి, ఏం జరిగిందో తెలుసుకోమని పురమాయించా. నే చేసిన ప్రయత్నం ఫలించింది.

సరయూ తల్లికి చెప్పిన సమాచారం విని దిగ్భ్రాంతి చెందా! కామేశం అంత దుర్మార్గుడనుకోలేదు. ఇప్పుడు తెలిసినా చేసేదేం లేదు.

సరయూ కామేశం అంటే చూపించే ఆరాధనని, లెక్కలవల్ల ఆమె చూపిస్తున్న యింట్రస్టు, ఆవేశం అవకాశంగా ఉపయోగించుకున్నాడు కామేశం. క్లాసులో సరయూని పొగడడంతో సరయూకి మరీ ఇష్టుడైనాడు. క్లాసులో సందేహాలు క్లాసైపోయాక సరయూని ఒంటరిగా ఉంచి తీర్చడం మొదలుపెట్టాడు. సందేహాలు తీరుస్తూ సుతారంగా మొట్టికాయలు కొట్టడం, జెల్లలు కొట్టడం చేసేవాడు.

కామేశం తనమీద చూపించే ప్రత్యేకమైన శ్రద్ధకి సరయూ మురిసిపోయింది. కానీ కామేశం మనసులో గూడుకడుతున్న కుళ్లుని పసిగట్టలేకపోయింది. ఇలా కొన్నాళ్లు జరిగాక ఓరోజు కామేశం 'నువ్వు చిన్నప్పుడు లెక్క తప్పుచేస్తే మాస్టర్లు ఏం చేసేవారో తెలుసా?'

అంటూ పొంటిపిక్క పెట్టేడు. దాంతో సరయూకి అనుమానం వచ్చి, అతనికి దూరం మెలుగుతూ వచ్చింది. అది పసిగట్టాడు కామేశం. తనూ కొన్నాళ్లు పట్టించుకోనట్టు తిరిగాడు. కానీ ఓనాడు సరయూని వెనగ్గా ఆగమని, మిగతా పిల్లలు వెళ్లిపోయిన తర్వాత, 'ఆరోజు అలా చనువు తీసుకోవడం తప్పయిపోయింది. సారీ' అంటూ కళ్లనీళ్లు పెట్టుకున్నాడట.

దాంతో సరయూ మెత్తబడింది. ఇంతకు ముందులా కాకున్నా ఇద్దరిమధ్యా చనువు ఏర్పడింది.

ఇంకోరోజు సరయూ ఏదో అడిగితే ఎనిమిది గంటలకి క్లాసయ్యాక తన రూముకి రమ్మన్నాడట. సరయు మొదట్లో తటపటాయించినా కామేశం రూము పక్కనే ప్రిన్సిపాల్ రూముకదా...ప్రిన్సిపాల్ రాత్రి తొమ్మిదివరకూ వుంటారు. కామేశం ఏదైనా అతిగా ప్రవర్తిస్తే, అరచి గోలచేస్తే ప్రిన్సిపాల్ ఎలాగూ వస్తాడన్న ధైర్యంతో కామేశం రూములోకి వెళ్లిందట సరయూ. కానీ ఆరోజు ప్రిన్సిపాల్ రాలేదన్న విషయం ఆమెకి తెలీదు.

లెక్కలతో మొదలైన సంభాషణ అటూ ఇటూగా మళ్లీ సినిమాల మీదకి వెళ్లింది. కొంతసేపటికి వరసల్లోకి వెళ్లింది. సరయూ వెళ్తానని లేచింది.

"సరయూ! నువ్వంటే నాకెంతో ఇష్టం" అంటూ సరయూ వెళ్లకుండా ఆపుచేశాడు కామేశం. గడి లోపలనుండి తలుపేసేశాడు."


అంతవరకూ చెప్పి ఆపుచేసింది లత... తర్వాత చెప్ప నవసరంలేదన్నట్టుగా. వింటున్న నా మనసు కూడా మొద్దుబారిపోయింది. లేత మనసుని నలిపేశాడు దుర్మార్గుడు. ఇంక సరయూ మామూలు మనిషి కాలేదు. ఒకవేళ అయినా, పాతసరయూ కాదు. ఒంటికి కారం పెట్టేనట్టు...మంటగా ఉంది. వాడిని ఏం చెయ్యాలి? ఏం చేస్తే మనసు శాంతిస్తుంది? మనసంతా చేతగానితనంతో చికాకుగా తయారైంది. అయినా "సరయూ బట్టలు ఎందుకు కాల్చేసింది" అనడిగా.

లత వెంటనే సమాధానం చెప్పలేదు. కాసేపాగి 'అవి ఆరోజు వేసుకున్న బట్టలు' అంది.

చెప్పడానికి తనకెంత అసహ్యంవేసిందో... వినడానికి నాకు అంతగానూ జుగుప్స కలిగించింది. ఇంక అవమానం సహించిన సరయూకెలా ఉందో! హాలాహలం శివుడి గొంతుకనే కాల్చింది. అలంకారం అయింది. ఈ హాలాహలం సరయు శరీరాన్ని, మనసుని దహిస్తోంది. సరయు జీవితానికి వికారంగా తయారైంది. కాల్చేస్తే బట్టలు కాలిపోయాయి. ఏం చేస్తే... ఆ భీభత్సానుభవం మనసు పొరలకిందకి సమాధి అవుతుంది? సరయూని బాధపెట్టిన వాడిని వదిలెయ్యకూడదు. ఏం చేస్తే వీడిని సాధించినట్టు? మేథమేటిక్స్ జీనియస్ రూపంలో భయంకర రాక్షసుడు దాగున్నాడని చెప్పడం ఎలా? ఈ విషయాలన్నీ ఇంకొకళ్ల ముందు చెప్పడానికి సరయూ ఒప్పుకుంటుందా? అలా చెప్పగల ధైర్యం దానికుందా? నా ఆలోచనల్లోనే సతమతమౌతూ సరయూని పిలిచాను.

సరయూ నా ఎదుటకి రావడానికి జంకింది. తల్లి పరవాలేదని చెప్పినా వినలేదు. నేనే సరయూ గదిలోకి వెళ్లా. మంచంమీద పడుకుని ఏడుస్తోంది. వెక్కుతోంది. దగ్గరగా వెళ్లి తలమీద చెయ్యేసి "ఇందులో నీ తప్పేం లేదు" అంటూ అనునయించాను. "ఈ విషయాన్ని ప్రిన్సిపాల్‌తో చెప్పి యాక్షన్ తీసుకునేట్టు చేయాలి. మనం మౌనంగా వుంటే వాడివల్ల మరికొంతమంది మోసపోవచ్చు. నువ్వు ధైర్యంగా ఉండాలి. నేను ప్రిన్సిపాల్‌తో మాట్లాడ్నా" అని అడిగాను.

సరయూ దేనికీ సమాధానం చెప్పలేదు. నేను రెట్టించలేదు. సరయూని వదిలేశాను. ఇంత జరిగినా వాడ్నేం చేయలేక పోయినందుకు, కనీసం ప్రయత్నమైనా చేయనందుకు చాలా బాధగా అనిపించింది. ఈ విషయంలో సరయూ నిర్ణయించుకోవాలి. ధైర్యం తెచ్చుకు నిలబడగలగాలి. ఈ విషయాన్ని రోజా సరయూతో మాట్లాడి ఆమె మనసుకైన గాయాన్ని కెలకడం నా కిష్టం లేదు. లత చెప్పిన దాన్నిబట్టి నాకు విషయం తెలిసిన దగ్గర్నుండి సరయూ తేరుకుంటోంది. మనసు తేలికపడి కళ్లల్లో ఓ విధమైన ధైర్యం కనబడుతోంది.




సరయూకి నేను ధైర్యం చెప్పిన నాలుగో రోజుకి నేను టీవీ చూస్తుండగా వచ్చి, "నాన్నా! మేథ్స్ లెక్చరర్‌మీద రిపోర్టు చెయ్యి" అంది ధైర్యంగా.

సరయూ ధైర్యానికి లోలోపలే మెచ్చుకున్నా. ఆ రోజు రాత్రే సరయూని తీసుకుని ప్రిన్సిపాల్ దగ్గరకెళ్లా. ఆ కాలేజీకి అతనే ప్రిన్సిపాల్, అతనే మేనేజ్‌మెంట్ కూడా. నే చెప్పిన విషయాలన్నీ విన్న అతను ఆశ్చర్యం పోయాడు. కాస్సేపు మా ఇద్దర్నీ నమ్మలేనట్టు చూశాడు. తర్వాత ఏమాలోచించుకున్నాడో ఏమో---

"కామేశం అలాంటివాడైతే...ఈ పాటికి ఎన్ని కంప్లైంట్స్ వచ్చి ఉండేవి. మీ అమ్మాయే పొరబడి ఉంటుంది. నాకు నమ్మకం లేదు" అంటూ సరయూ చెప్పిందంతా కొట్టిపారేశాడు.

ప్రిన్సిపాల్ ప్రవర్తన నాకు ఆశ్చర్యం కలిగించింది. సరయూని కాదనడంతో సరయూకి కళ్లనీళ్ల పర్యంతం అయింది. అది చూసి, ఇంక మాట్లాడ్డానికేం లేదన్నట్టు సోఫాలోంచి లేచి 'మీరెళ్లండి' అన్నాడు ప్రిన్సిపాల్.

ఆ సంఘటన తర్వాత సరయూ మరీ కుంగి పోయింది. తను చెప్పింది ఎవరూ ఎందుకు నమ్మడంలేదు అంటూ బాధపడింది. అవమానమూ సహించి, నిరసన ఎదురయేసరికి పరితపించిపోయింది.

నేను సరయూని కూచోబెట్టి, "నేను నిన్ను నమ్ముతున్నా, అందరూ నిన్ను నమ్మాలను కోడం పొరపాటు. వాళ్లకి నీమీద నమ్మకం కలిగే వరకూ నువ్వు ధైర్యంగా ఉండాలి. ఈ విషయం అంతు తేలేవరకూ ఇంకా ఎన్ని అవమానాలు పడాల్సి వస్తుందో...ధైర్యంగా ఉండు" అంటూ అనునయించి చెప్పా.

సరయూ మాట్లాడలేదు. అదే సమయంలో లత 'భారతితో మాట్లాడండి' అంటూ సలహా ఇచ్చింది.

భారతి మా దూరపు బంధువు ప్రస్తుతం. ఈ వూళ్లోనే డి.ఎస్.పి.గా వుంది. భారతి వాళ్లాయన ప్రభు గల్ఫ్‌లో ఇంజనీరుగా చేస్తున్నాడు. బంధుత్వమున్నా, మా మధ్య రాకపోకలు అంతగా లేవు గానీ అంతకన్నా గత్యంతరం లేదు. మర్నాడు సరయూని తీసుకు భారతి ఇంటికి వెళ్లా. నే చెప్పిన విషయాలన్నీ విని, 'నేను సరయూతో విడిగా మాట్లాడాలి' అంది.

ఇక్కడా అపనమ్మకం. ప్రతి సంఘటనకి అనేక రూపురేఖలు. ఎవరు నిజం చెప్తున్నారో, ఎవ

రబద్ధం చెప్తున్నారో తెలుసుకోవడం కష్టం. అందుకే 'సరే' అన్నా.

సరయూని లోపలి గదిలోకి తీసుకెళ్లింది. గంట తర్వాత బైటకి వచ్చిన సరయూని గమనించా. కళ్లల్లో చేదు లేదు. పెదిమలు ఒణకడం లేదు. కళ్లల్లో ఓ నిర్ణయం. బిగించిన పెదిమల్లో ఓ నిశ్చయం ఉన్నాయి. నా కదే చాలు. దానికి

## పెళ్లి వద్దు!

సింగపూర్‌లోని మహిళల ప్రస్తుత నినాదం ఇదే! సింగపూర్ ప్రభుత్వం మాత్రం మహిళలను పెళ్లి చేసుకోమని ప్రాథేయపడుతుంటే, వారసలు తమకు పెళ్లే వద్దని మంకుపట్టు పడుతున్నారట. ఇంతకూ పెళ్లొద్దంటున్న పడతుల వయసెంతో తెలుసా? ముప్పై. ఎట్లాగూ పెళ్లి వయసు దాటిపోయింది, పైగా కెరీర్ మైండెడ్ అయిపోయారు సంపూర్ణంగా. పెళ్లాడేందుకు తగిన తీరికా, ఓపికా లేవట. అందుక్కారణం ఆఫీసు పనుల్లో యమబిజీగా వుండటమే కాని మరొకటి కాదట!

ఎస్.

ధైర్యం చేకూరడమే నాకు కావలసింది.

మేం భారతిని కల్సిన వారం రోజు లకి భారతి మా ఇంటి కొచ్చింది. భారతి చెప్పిన విషయాలు ఆశ్చర్యాన్ని కలిగించాయి.

కాలేజీ ప్రిన్సిపాల్ కామేశం అలాంటి వాడంటే నమ్మలేదు. అద్సరే. కామేశం -'సరయూ తనతో చనువు తీసు కుంటూ ప్రవర్తించేదని, తను వారించే వాడ్నని, మగపిల్లలతో కల్సి క్లాసు లెగ్గొట్టి కూల్‌డ్రింక్స్ పార్లర్‌లో కబుర్లు చెప్తూ కాలం గడిపేదని, తనెన్నో సార్లు కలుగజేసుకుని మందలించే వాడ్నని....ఆ కసితో ఈ విధంగా పుట్టించిందని' చెప్పాడు.

"నేను ప్రిన్సిపాల్‌ని కల్సినరోజే ఎస్.పి.-నన్ను తొందరపడి ఏ చర్యా తీసుకోవద్దంటూ-చెప్పాడు' అంది భారతి.

ఎందుకంటే ఇది ప్రైవేట్ కాలేజీ, చెడ్డ పేరేదైనా వస్తే విద్యార్థుల సంఖ్య పడిపోతుంది. అందుకే ప్రిన్సిపాల్ ఈవిధంగా వత్తిడి తెచ్చాడు. భారతి సమాచారం చెప్పిన రెండు రోజులకి, సరయూ పెర్‌ఫార్మెన్స్ బాగులేదని కాలేజీనుండి తీసేస్తూ నోటీసిచ్చి సరయూ సర్టిఫికెట్లన్నీ పంపేశాడు ప్రిన్సిపాల్.

ఇది జరిగాక నాకు పట్టుదల ఎక్కువైంది. ఎక్కడో అన్యాయం జరిగిపోయింది. ఆ అన్యాయాన్ని న్యాయం అని రుజువు చేయడానికి అందరూ సాయశక్తులా కృషి చేస్తున్నారు. జరిగిన అన్యాయానికి సరైన శిక్ష భూమిమీద లేదు. కానీ అన్ని సిగ్గులు వదులుకుని, అన్ని అవమానాలూ సహించి న్యాయంకోసం 'దేహీ' అంటే అదికూడా అందరికీ అందుబాటులో లేని వస్తువని తేల్చేస్తున్నారు. 'ఎందుకిలా జరుగుతోంది?' అని ప్రశ్నించే సత్తా లేకపోతోంది నాగరిక మానవుడికి. ఈ విషయాన్ని భారతికి చెప్పా. భారతి నాకు ఎటువంటి హామీ ఇవ్వలేదు. కానీ కామేశం గురించి విషయం సేకరిస్తాను అంది.

ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు పంపేశాక సరయూ దిగులు పడింది. నేను సర్ది చెప్పా--ఓ ఏడాది పోయినా ఫర్వాలేదు అంటూ. కానీ నాకే దిగులు పట్టుకుంది--ఏం చెయ్యలేని నా నిస్సహాయతకి.

❄ ❄ ❄

ఓరోజు షాపింగ్ సెంటర్‌లో భారతి కనిపిస్తే... ఆమెతో వాళ్లింటికెళ్లా.

భారతి కామేశం గురించి చెప్పింది.

కామేశం ఇప్పటికి నాలుగు కాలేజీలు మారేడు. ఎవరు ఎక్కువ ఇస్తానంటే అక్కడికి వెళ్లిపోతాడు. ప్రస్తుతం ఈ కాలేజీవారు ఏడాదికి నాలుగు లక్షలిస్తున్నారు. కామేశంవల్ల కాలేజీలో పిల్లల సంఖ్య పెరిగింది. అతను ఆడపిల్లలతో చెడుగా ప్రవర్తించినట్టు చెప్పుకోతగ్గ కంప్లైంట్స్ లేవు. కానీ అతను కెరీర్ స్టార్ట్ చేసిన కాలేజీ ప్రిన్సిపాల్ మాత్రం కామేశం కాలేజీలో చేరిన నీలాంజి అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని చెప్పాడు. నీలాంజన్ని నేను కలియలేదు. ఆవిడకూడా కామేశానికి సపోర్టుగానే మాట్లాడవచ్చు. కానీ కామేశం ఉంటున్న ఫ్లాట్స్‌లో వాళ్లని ఎంక్వైరీ చేశా. స్పష్టంగా ఎవరూ ఏమీ చెప్పలేదు గానీ, కాలేజీ అమ్మాయిలవట్ల అసభ్యంగా ప్రవర్తించాడంటూ ఎవరో ఇద్దరు ముగ్గురు కామేశం ఇంటికొచ్చి గొడవ చేశారని, కొందరు చేయి చేసుకున్నారని మాత్రం చెప్పారు. కానీ వాళ్లెవరైనదీ తెలియ లేదు. ఆఫ్‌కోర్స్ తెలిసినా లాభం లేదు.

భారతి చెప్పిన సమాచారం సరయూకిగాని, దాని మనసులో రగులుకుంటున్న అనలానికి గానీ ఏమాత్రం ఊరట కలిగించదు. కామేశాన్ని ఎవరూ బైట పెట్టలేకపోతున్నారు. ఎక్కడుంది లోపం? సరయూ చూపించిన ధైర్యం, తెగువ అన్నీ బూడిదలో పోసిన పన్నీరేనా? కామేశం లాంటి వాళ్లకి సిగ్గుండదు. ఎన్ని గొడవలు వస్తా, తన్నులు తిన్నా మర్చిపోతారు. మళ్లీ మొదటికే వస్తారు. దీనికి అంతం ఎక్కడ?

❄ ❄ ❄


కాని, నే ననుకోని విధంగా సరయూకి న్యాయం జరిగింది. సరయూకే కాదు; కామేశం కామప్రవృత్తికే గొడ్డలివేటులా తగిలింది.

షాపింగు సెంటరులో భారతిని కలిసిన నెలరోజుల తర్వాత భారతి ఉత్సాహంగా మా ఇంటి కొచ్చింది. నన్ను వాళ్లింటికి తీసుకెళ్లి లోపలి నుండి ఓ వీడియో కాసెట్ తీసుకొచ్చి పెట్టి, టీవీ ఆన్ చేసింది.

టీవీలో మొదట భారతి పిల్లలు మంచంమీద ఆడుకుంటూ కనిపించారు. తర్వాత భారతి, ప్రభు(భారతి మొగుడు), పిల్లలతో పాటు మంచం మీద ఆడుకుంటూ కనిపించారు. అది కాస్త నడిచాక అదే మంచానికి మూలగా సరయూ కూర్చుంది. తనకి జరిగిన అనుభవం చెప్తోంది. స్క్రీనుమీద లేకపోయినా భారతి మధ్య మధ్యలో సరయూని ప్రశ్నిస్తోంది. ఆ వాయిస్ రికార్డయింది. సరయూ తొణక్కుండా సమాధానాలు చెప్తోంది.

సరయూ తర్వాత...అదే మంచంపై సరయూ స్థానంలో ఒక స్త్రీ వచ్చింది. ఆమెకు దాదాపు ముప్పయ్‌మూడే ళ్లుంటాయి. 'ఆమె ఎవరా' అని భారతివైపు తిరిగా. అప్పుడే ఆమె చెప్పడం మొదలుపెట్టింది.


'నాకు కామేశం...గత పదిహేనేళ్లుగా తెలుసు. నేను కోచింగ్ సెంటర్‌లో జాయిన్ అయిన ఏడాదికి కామేశం అదే కోచింగ్ సెంటర్‌లో జాయిన్ అయ్యాడు. అప్పు డతనికి పాతికేళ్లు. తెల్లగా మంచి ఆకర్షణీయంగా ఉండేవాడు. అతను చెప్పే లెక్కలుకూడా అంత ఆకర్షణీయంగా ఉండేవి. అతన్ని డౌట్స్ అడిగే దాన్ని.



మొదట్లో ఎక్కడవడితే అక్కడ వివరించి చెప్పేవాడు. కొన్నాళ్ల తర్వాత టీచర్స్ రూముకు రమ్మనేవాడు. రూములో ఎవరూ లేనప్పుడు సరదా లాడేవాడు. నా కదేం పెద్ద అభ్యంతరం అనిపించలేదు. నన్ను ప్రత్యేకంగా చూసి, నన్ను పొగిడేవాడితో ఆపమాత్రం చనువుతో ప్రవర్తించడం తప్పనిపించలేదు. అది నేను ఎంజాయ్ చేసేదాన్ని కూడా. కానీ ఓ రోజు ఎవరూ లేకుండా చూసి టీచర్స్ రూములో నన్ను ముద్దు పెట్టుకున్నాడు. నేను భయపడ్డా. చాలారోజులు కామేశాన్ని తప్పించుకు తిరిగా. కామేశం నన్ను పట్టించుకోవడం మానేశాడు. అది నాకు వెలితిగా అనిపించింది. నేనే కరిగిపోయి అతనికి చేరువయ్యాను. నేను లెక్కలకోసమే అతని దగ్గరికెళు తున్నానన్న పంచన. అతని కవేం లేవు. అతను నన్ను వశం చేసుకున్నాడు. ఇద్దరం ఒక టయ్యాం. తర్వాత నే ప్రెగ్నెం టయ్యా. అది తెలిసినా కామేశం పట్టించుకోలా. ఇంట్లో తెలి సింది. నాన్న కొట్టారు. కామేశం విషయం తెలుసుకున్నారు. కామేశం అవుననలేదు. కాదనలేదు. మొదటిసారిగా కామేశంమీద, అతను చూపించే అభిమానంమీద అనుమానం కలిగింది. కానీ, నాన్న అతన్ని వదలలేదు. కామేశం మూడు లక్షల కట్నం తీసుకుని పెళ్లికి ఒప్పుకున్నాడు. దాంతో నాన్న ఆర్థికంగా కుంగిపోయాడు. దాన్ని ఇప్పటికీ కామేశం వెటకారం చేస్తూ--రెండు రూపాయల మాత్రతో వదిలిపోయేది; మీనాన్న మూడు లక్షలు ఖర్చుపెట్టాడు--అంటూ. ఏం చెయ్యను? నా చేయి దాటిపోయింది. నే చులకనై పోయాను.' ఆమె ఉబికివస్తున్న ఏడుపు కంట్రోల్ చేసుకోడానికి కాసేపు ఆగింది.

'నా పెళ్లయింది. చదు వాగిపోయింది. నాలుగై దేళ్లు గడిచాయి. కామేశానికి పేరొచ్చింది. ఓ కాలేజీవాళ్లు ఏడాదికి లక్ష రూపాయ లిస్తా నన్నారు. ఆ కాలేజీకి మారిపోయాడు. అతనికి లెక్కలు చెప్పడం వృత్తి. డబ్బుమీద ఆసక్తి. అమ్మాయిల్ని సెడ్యూస్ చెయ్యడం ప్రవృత్తి. ఆ కాలేజీలోనూ చిన్న గొడవలయ్యాయి. ఎక్కువగా కామేశంమీద ప్రభావం చూపలేదు. కామేశం పేరు పెరిగింది. కాలేజీలు మారాడు. డబ్బు వస్తోంది. అతని ప్రవృత్తికి కినిసి ఇద్దరు ముగ్గురు అమ్మాయిల తల్లిదండ్రులు ఇంటికి వచ్చి గొడవచేసి కామేశాన్ని కొట్టారు కూడా! దేనికీ అతను చలించడు. నాకు కామేశ మన్నా, అతని ప్రవృత్తి అన్నా భయం వేస్తోంది. మొదట్లో అతను నామీద చూపించే ఇంట్రస్టు ప్రేమే అనుకుని మోసపోయా. అతని తత్వం అని తెలిశాక కుంగిపోయా. కానీ చేసేదేం లేదు. నన్నా ఖాతరు చెయ్యడు. ఈ మధ్య కొడుతున్నాడు కూడా! చాలా రోజుల్నించీ ఆలోచిస్తున్నా...ఏం చేస్తే కామేశం ఆగుతాడు, దీనికి అంతం ఎక్కడ? అమ్మాయిల తల్లిదండ్రులు ఎంత నాజుకు పరిస్థితిలో ఉంటారో అర్థం చేసుకోగల్ను. ఇన్ని అర్థం చేసుకుని నే చేయగలిగింది ఏమిటి? నేను కూడా కొంత కారణమేమో అన్న అనుమానం వచ్చింది. కానీ నా నిస్సహాయత నాకు తెలుసు. నాకున్న శక్తియుక్తులతో కామేశాన్ని అడ్డు కోలేను; మార్చలేను! మరి ఎక్కడో, ఎప్పుడో అవకాశం రాకతప్పదు...కామేశానికి బుద్ధి చెప్పాలి అని చాలా రోజులుగా నిర్ణయించు కున్నా. ఆసమయంలోనే మా ఎపార్ట్‌మెంట్స్‌లో వున్నావిడ మీ గురించి, మీరు చేస్తున్న ఎంక్వైరీ గురించి చెప్పింది. మీరు డి.ఎస్.పి. అని కూడా చెప్పింది. అందుకే ధైర్యం చేశా!" అంది. అక్కడితో వీడియో ఆగిపోయింది.

ఆ వీడియోలో చూసింది నమ్మలేక పోయా. కామేశం భార్యే అతన్ని శిక్షిద్దామనుకోవడం విని అవాక్కయిపోయా!...




"ఇప్పుడేం చేద్దాం చెప్పండి" అంది భారతి.

"కామేశం మీద కేసు పెట్టొచ్చు.' అన్నా.

"కాదు. ఈ వీడియోలో కామేశం ప్రవృత్తికి సాక్ష్యం వుంది కానీ, సరయూకి జరిగిన అన్యాయానికి ఏ విధమైన సాక్ష్యమూ లేదు. ఈ వీడియో వుపయోగించి ముందు సరయూకి జరిగిన అన్యాయాన్ని సరిచెయ్యాలి" అంది భారతి ఆలోచన్లో పడి.

❄ ❄ ❄

## వేలం వెర్రి!

ఇంకెవరిది? సుప్రసిద్ధ పాప్ గాయని జెన్నిఫర్ లోపెజ్‌దే! లోపెజ్ అభిమానులు ఈ ఏడాదికి ఆమె హెయిర్ కట్టే ది బెస్ట్ హెయిర్ స్టయిల్ అని తీర్మానించేసి, అత్యుత్తమమైన హెయిర్ స్టయిల్ బహుమతి ఇచ్చారట. కనుక జెన్నిఫర్ లోపెజ్ హెయిర్ స్టయిల్‌ను అనుసరించి ప్రపంచవ్యాప్తంగా బోలెడుమంది సుందరీమణులు తామూ హెయిర్ కట్ చేయించుకున్నారట. జెన్నిఫర్‌కు జోహార్ చెయ్యవలసివుంది!

ఎస్.

నే వీడియో చూసిన నాలుగురోజులకి ఓరోజు పొద్దున్నే ఏడుగంటలకి కాలేజీ ప్రిన్సిపాల్ మా ఇంటికి వచ్చాడు. 'సరయూని కాలేజీనుండి తీసేయ్యడం తన తప్పేనని... తను కామేశాన్ని అంత గుడ్డిగా నమ్మకుండా వుండవలసిందని' అంటూ కామేశాన్ని నానాతిట్లు తిట్టి, సరయూని పెర్సనల్‌గా క్షమాపణ అడిగి కాలేజీకి రమ్మన మని బతిమాలి వెళ్లిపోయాడు.

నేను, సరయూ ఆశ్చర్య పోయాం. ప్రిన్సిపాల్ వెళ్లిపోయాక సరయూ వడిగా- "చదువు తావా?"అని.

"ఊఁ," అంది.

"ఆ కాలేజీకి వెళతావా?"

వెళతానన్నట్టు బుర్రూపింది సరయూ.

మర్నాడు సరయూని తీసుకుని కాలేజీకి వెళ్లా. సరయూ స్కూటరు వెనక సీటునుండి దిగిందో లేదో టపటపమని చప్పట్లు వినిపిం చాయి. ఏమిటా అని తలపైకెత్తి చూశాం. రెండో అంతస్తులో బాల్కనీలో వున్న పిల్లలు... సరయూ క్లాస్‌మేట్స్ చప్పట్లు కొడుతున్నారు. అప్పుడనిపించింది--పిల్లలు స్వచ్ఛమైన వాళ్లు ...వాళ్లకి న్యాయం తప్ప మరొకటి అఖ్ఖర్లేదు అని. ■